వీరనారి చాకలి ఐలమ్మ

- పలు ప్రాంతాల్లో నివాళులర్పించిన ఎమ్మెల్యేలు, పలు సంఘాల నాయకులు,
- జయంతి కార్యక్రమంలో ఐలమ్మ త్యాగాన్ని కొనియాడిన పలువురు

ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, జయసింహ

న్యూబోయిన్‌పల్లి రజక అభివృద్ధి సేవా సంఘం దోబీఘాట్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, తదితరులు

బోయిన్‌పల్లిలోని రజక సంఘం కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్నజంపన ప్రతాప్, తదితరులు

చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్

చిక్కడపల్లి, సెప్టెంబర్ 26: తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన శైలితో ధీర త్వాన్ని చాటిన వీరనారి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. తెలంగాణ రజక(దోబీ) అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం లోయర్‌ట్యాంక్‌బండ్ వీరనారి చాకలి 129 ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహా, అభివృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ ఊరపు నరసింహ, మందలపు గాంధీ,ప్రధాన కార్యదర్శి జూపల్లి రాజశేఖర్, చంద్రమోహన్, కిషన్, శ్రీధర్, సుధాకర్, అశోక్, రమేశ్, సాయి సత్య నారాయణ, కుమార్, బీఆర్ఎస్ నాయకులు శ్యామ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

లోయర్ ట్యాంక్ బండ్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కల్వగోపి, సిరిగి శ్యామ్, రమేశ్, మధు, వెంకటేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయ సంస్థలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ ఐలమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు చంద్రకళ, జి.మధన్‌మోహన్, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మారేడ్‌పల్లి: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. మడ్‌పోర్టులోని దోభీఘాట్ ఫేస్-2 రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని మడ్‌పోర్టు దోభీఘాట్‌లో ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత సాయన్న, బేవరేజేస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోర్డు మాజీ ఉపాధ్యాక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్, అనితా ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీవీఎన్ శ్రీనివాస్, ముప్పిడి గోపాల్, బీజేపీ నాయకులు భానుక మల్లికార్జున్ నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తిగా నిలిచిన ధీరవనిత చాకలి ఐలమ్మ పేరును సీఎం రేవంత్‌రెడ్డి కోఠిలోని మహిళా విద్యాలయానికి పెట్టడం ఎంతో సంతోషకరమని అన్నారు. అనాడు స్వరాష్ట్రం కోసం జరిగిన తెలంగాణ విముక్తి ఉద్యమంలో మెరిసిన అగ్ని కణమే వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత సాయన్న, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరులో ఐలమ్మ రాకతో భూమి, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిందన్నారు. ఆమె స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఐలమ్మ ఆశయాలను భావితరాలకు అందించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగిలి రాజు, రావుల సతీశ్, శ్రీనివాస్, కన కయ్య, పనస సంతోష్, సి.బద్రినాథ్‌యాదవ్, శ్యాంసుధర్‌రెడ్డి, తేజ్‌పాల్, నాగినేని సరిత, సి.వైష్ణవి, మడ్‌పోర్టు రజక సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, శంకర్, కృష్ణ, ఎల్‌ఆర్ ఎల్లయ్య, భాస్కర్, సతీశ్, సోమయ్య, రాజు, నందు, గణేశ్‌తో పాటు రజక సంఘం ఫేస్ 2లోని ఏ, బీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శమని బీజేపీసీబీ సంస్థ సభ్య కార్యదర్శి బి.రవి అన్నారు. ఉద్యోగులు, అధికారులు ఐలమ్మ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు

ఉస్మానియా యూనివర్సిటీ: బౌద్ధనగర్, ఓయూలో ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు. బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్ట అశోక్ సేవా సంఘం వద్ద బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ నివాళులర్పించారు.

ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం ఎంతో గొప్పదని అన్నారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, బాలయ్య, శ్రీను, బీజేపీ నాయకులు నాగేశ్‌రెడ్డి, ప్రభుగుప్తా, కిన్నెర దత్తు, అజయ్, భిక్షపతియాదవ్, శ్రీనివాస్‌చారి, బైరి సురేశ్, ఓములు, బాలకృష్ణ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రజక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాగల్ల గంగాధర్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థి నాయకులు ఆర్ ఎల్ మూర్తి, డాక్టర్ ఇంద్రకంటి వెంకటేశ్, డాక్టర్ విఠల్, లింగమయ్య, రమణ, శ్రీకాంత్, వెంకట్, రాము పాల్గొన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక చైర్మన్ కంచర్ల బద్రి ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పించారు. డాక్టర్ కొండా నాగేశ్వర్‌రావు, డాక్టర్ వంశీధర్, డాక్టర్ కోటేశ్, విద్యార్థి సంఘాల నేతలు సనుగుల రంజిత్, సుమంత్, శ్రీకాంత్‌యాదవ్, నామ సైదులు, దర్శనం జాన్, ఆంజనేయులు, లావణ్య పాల్గొన్నారు.

సీతాఫల్‌మండిలో..

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ శివాజీ విగ్రహం వద్ద ఓబీసీ మోర్చ రాష్ట్ర నేతల ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నేత సారంగపాణి పాల్గొని ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు. సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, అంబాల రాజేశ్వరరావు, సురేశ్, అడ్వకేట్ సురేందర్, దేవుడు కుమార్, ఈఎల్ ప్రతాప్, చిన్న, అనిల్, వినయ్ పాల్గొన్నారు.

అడ్డగుట్టలో

అడ్డగుట్ట: చాకలి ఐలమ్మ రజక సంఘం సికింద్రాబాద్ ఆధ్వర్యంలో అడ్డగుట్టలో ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘం నాయకులు లోకుంట్ల శ్రీధర్, సంతోష్‌కుమార్, శివ, మహేందర్, శ్రీను, రాజు, కిషన్, స్వామి, చంద్రయ్య, దుర్గాప్రసాద్, రవి, సురేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓయూలో బహుజన బతుకమ్మ

బహుజన బతుకమ్మ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు, విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: ఈనెల 27న ఓయూలో బహుజన బతుకమ్మ నిర్వహించనున్నట్టు పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ తెలిపారు. సంబంధిత వాల్‌పోస్టర్‌ను క్యాంపస్‌లోని ఏఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ, మహిళలు గౌరవంగా జీవించే హక్కును చాటి చెబుతూ వచ్చేనెల 2 నుంచి 10వ తేదీ వరకు బహుజన బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నట్లు చెప్పారు. లింగ సమానత్వాన్ని బలపరుస్తూ, మహిళలపై హత్యాకాండను ఖండించాలని పిలుపునిచ్చారు. విద్యార్థినులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఝాన్సీ, అధ్యాపకులు డాక్టర్ రాజ్యలక్ష్మి, రమ్యశ్రీ, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణవాసి సుధాకర్‌గౌడ్‌కు అరుదైన గౌరవం



లేబర్ పార్టీ సమావేశానికి హాజరైన సుధాకర్‌గౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: తెలంగాణవాసి సుధాకర్‌గౌడ్ అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఇంగ్లాండ్‌లో అధికారంలో ఉన్న లేబర్ పార్టీ నిర్వహించిన సమావేశానికి హాజరయ్యే అరుదైన అవకాశాన్ని ఆయన అందిపుచ్చుకున్నారు. కాంగ్రెస్ నుంచి హాజరైన నలుగురు సభ్యుల్లో సుధాకర్‌గౌడ్ ఒకరు కావడం విశేషం. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ దిగ్గజ నేతలతో కలిసి సమావేశంలో పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సీఎం పెట్టుబడులను ఆకర్షించేందుకు లండన్‌లో నిర్వహించిన సమావేశంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారు. తనకు అవకాశం కల్పించినందుకు అగ్రనాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

దూరవిద్య ఎంబీఏ పరీక్ష తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: ఓయూ దూరవిద్యా కేంద్ర మైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే ఎంబీఏ కోర్సు పరీక్ష తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. సెమిస్టర్ వైస్ స్కీమ్ ఎంబీఏ మొదటి, రెండు, మూడు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇయర్ వైస్ స్కీమ్ ఎంబీఏ అన్ని సంవత్సరాల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4 నుంచి నిర్వహించనున్నట్లు గతంలోనే ప్రకటించామని గుర్తుచేశారు. పరీక్షలను అదేరోజు నుంచి నిర్వహిస్తున్నప్పటికీ, పరీక్షలు నిర్వహించే తేదీలను మార్చినట్లు చెప్పారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి

అడ్డగుట్టలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

మడ్‌పోర్టులో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలల వేసి నివాలర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

వారాసిగూడ శివాజీ విగ్రహం వద్ద వీరనారి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి టీచర్స్‌కాలనీలో స్వచ్ఛ సర్వేక్షణ్

బొల్లారం: కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి టీచర్స్‌కాలనీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం కాలనీ వాసులతో కలిసి కంటోన్మెంట్ బోర్డు శానిటేషన్ సిబ్బంది కాలనీలో పార్కును శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి అమిత్, సిబ్బంది, కాలనీవాసులు భిక్షపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో

బన్సీలాల్‌పేట్: ఎన్‌టీపీసీ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీసేవలో భాగంగా గాంధీ దవాఖాన పరిసరాలలో పారిశుధ్య పనులు చేపట్టి, అవగాహన నిర్వహించారు. ఎన్‌టీపీసీ జనరల్ మేనేజర్లు పాణిగ్రహి, రోహిత్, సురేశ్ వెంకటేశ్, అధికారులు సంస్థ ప్రాంతీయ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని పరిసరాలను శుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతల గురించి ప్రజలకు వివరించారు. గాంధీ వార్డుల్లో మరింత మెరుగైన పారిశుధ్యం కోసం చెత్త డబ్బాలను దవాఖాన పరిపాలనాధికారులకు అందజేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్‌ఎన్ రాజకుమారి, ఎన్‌టీపీసీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

గాంధీ దవాఖానకు చెత్త డబ్బాలను అందజేసిన ఎన్‌టీపీసీ అధికారులు

అస్సాం ముఖ్యమంత్రిని కలిసిన కార్పొరేటర్లు

సికింద్రాబాద్/అడ్డగుట్ట, సెప్టెంబర్ 26: నార్త్ ఇండియాకు స్టడీ టూర్ వెళ్లిన నగర కార్పొరేటర్లు అస్సాం సీఎం హిమంత బిశ్వవర్మను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ సీఎంను కలిశారు. ఆమె మాట్లాడుతూ టూర్‌లో భాగంగా షిల్లాంగ్‌లోని మున్సిపల్ బోర్డును సందర్శించినట్లు తెలిపారు. పలు అంశాలపై అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. అస్సాం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాలు, సంక్షేమ పథకాలపై చర్చించినట్లు కార్పొరేటర్ తెలిపారు.

ఎన్‌ఎఫ్ఐఆర్‌టీడబ్లూ జాతీయ ఉపాధ్యక్షుడిగా వెంకటేశం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 26: ఈనెల 24, 25 తేదీల్లో బెంగుళూరులో జరిగిన ఎన్ఎఫ్ఐఆర్‌టీడబ్లూ (ఏఐటీయూసీ అనుబంధం) మహాసభలలో జాతీయ ఉపాధ్యక్షుడిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్‌ఖాన్ వెంకటేశంతోపాటు ఏఐటీయూసీ నేత బోస్, కంచర్ల జమలయ్యకు ఘనస్వాగతం పలికారు. ఆటో, క్యాబ్ ప్రైవేట్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ ఇమ్రాన్, ఉపాధ్యక్షుడు రాజు, సహాయ కార్యదర్శి తిరుమలేశ్, గనబోయిన వెంకటేశ్, సామల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నరసింహశర్మకు చిలకమర్తి స్మారక పురస్కారం

నరసింహశర్మకు పురస్కారాన్ని అందించిన డాక్టర్ రమణాచారి

ముషీరాబాద్, సెప్టెంబర్ 26: కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సన్నిధానం నరసింహశర్మకు కిన్నెర-చిలకమర్తి స్మారక సాహితీ పురస్కారం ప్రదానోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి పాల్గొని పురస్కారాని అందించి సత్కరించారు. ఆచార్య అనుమాండ్ల భూమయ్య, ముక్తేవి భారతి, వోలేటి పార్వతీశం, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ కార్యదర్శి మద్దాళి రఘురాం పాల్గొన్నారు.

నర్సమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ముషీరాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ట్రస్టు చైర్మన్ త్రినాథరావు శర్మ ప్రారంభించారు. – ముషీరాబాద్

బధిరుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న డీఎస్‌డీ అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్

చిక్కడపల్లి, సెప్టెంబర్ 26: బధిరుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వాలు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ డెఫ్(డీఎస్‌డీ) రాష్ట్ర అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లిలోని డీఎస్‌డీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ బధిరుల దినోత్సవం నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో వినికిడి లోపం కలిగిన వారు తీవ్రంగా వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య అభివృద్ధి కోసం సింగిల్ లాంగ్వేజ్ స్కూల్ ఏర్పాట చేయాలని అన్నారు. కార్యక్రమంలో డీఎస్‌డీ ఉపాధ్యక్షుడు కాటమోని వెకంటేశ్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, సత్యనారాయణ, వాసుదేవరావు, సుక్కయ్య, కరీం, మునీశ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వీల్ బ్యారెల్స్ అందజేత

పారిశుధ్య కార్మికులకు వీల్ బ్యారెల్స్ అందజేస్తున్న బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ హేమలత

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 26: రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్తా చెదారం వేయకూడదని, పారిశుధ్య నిర్వహణలో బల్దియాకు ప్రజలు సహకరించాలని బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత అన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా-హీ-సేవలో భాగంగా శానిటేన్ విభాగం ఆధ్వర్యంలో 12 వీల్ బ్యారెల్స్‌ను గురువారం చాచానెహ్రూనగర్ కమ్యూనిటీహాలు వద్ద శానిటరీ సూపర్‌వైజర్లకు అందజేశారు. కార్యక్రమంలో జవాన్లు జాన్ సుందర్, రాజు, ఎస్ఎఫ్ఏలు గోవిందరాజ్, శంకర్, నారాయణ, వినోద్, నర్సింగ్, బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మిపతి, విజయ్‌పాల్, మురళి, నర్సింగ్‌రావు, రమేశ్, దినేశ్, నాగభూషణం, లక్ష్మి నారాయణ, అబ్బాస్, జావెద్, శాబుద్దీన్, శ్రీలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ స్ఫూర్తి సభలను జయప్రదం చేయండి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాగేశ్వర్‌రావు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) స్వర్ణోత్సవ స్ఫూర్తి సభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ నేతలు నాగేశ్వర్‌రావు, సుమంత్, స్వాతి పిలుపునిచ్చారు. ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని న్యూసెమినార్ హాల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ సంఘం ఆవిర్భావం జరిగి 50 ఏండ్లు అవుతున్న సందర్భంగా ఈనెల 30 నుంచి వచ్చే నెల 30వ తేదీ వరకు స్వర్ణోత్సవ స్ఫూర్తి సభలను నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. విద్యారంగ సమస్యలపై యాభై ఏళ్లుగా పీడీఎస్‌యూ అలుపెరగని పోరాటం చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రుక్మత్ పాషా, కోటేశ్వర్, ప్రశాంత్, సతీశ్, వెంకటేశ్, అంజి, నరేశ్, ధనుష్, భువన, నవ్యశ్రీ, ప్రణీత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలి

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 26: విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. సికింద్రాబాద్ జింఖాన మైదానంలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14-17 ఖోఖో, కబడ్డీ క్రీడ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు నైపుణ్యాని వెలికి తీసేందుకు దోహదపడుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బడ్జెట్‌లో క్రీడారంగానికి రూ.361 కోట్లు కేటాయించారని చెప్పారు. కంటోన్మెంట్‌లోని క్రీడాకారులందరికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. అదేవిధంగా బస్తీ, కాలనీల్లో క్రీడా మైదానాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ముషీరాబాద్ డీఈఓ చిరంజీవి, సికింద్రాబాద్ డీఈఓ శ్రీధర్, రమేశ్‌గౌడ్, శ్రీదేవి, చంద్రకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

చిక్కడపల్లి, సెప్టెంబర్ 26: పద్మశాలి ప్రజా సంఘం ముషీరాబాద్ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి శుక్రవారం అశోక్‌నగర్ చౌరస్తాలోని నిర్వహిస్తామని సంఘం కార్యదర్శి పున్న సత్యనారాయణ తెలిపారు. గురువారం గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరు అవుతారని తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు బింగి నవీన్‌కుమార్, ఎయిర్‌టెల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమై శిశువు పుట్టుకే లక్ష్యం

అమీర్‌పేట్, సెప్టెంబర్ 26: అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఆప్టిమైజింగ్ ఫీటల్ అవుట్ కమ్స్ పేరుతో 3వ ఎడిషన్ వార్షిక సదస్సు గురువారం అమీర్‌పేట్‌లోని హోటల్ మారీగోల్డ్‌లో జరిగింది. అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ ఆసుపత్రుల ఫీటల్ మెడిసిన్ హెడ్ డాక్టర్ అమిత ఇందర్‌సేన్ సదస్సును ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన శిశువు పుట్టుకే లక్ష్యమన్నారు. ఆరోగ్యకరమైన బిడ్డను ప్రసవించడానికి పిండం చికిత్స, నవజాత శిశువు జీవన నాణ్యతను పెంచడం, ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చే వారి సంఖ్య పెరుగుతుండడంతో గర్భధారణ సక్సెస్ రేటును ఎంచడం వంటి అనేక అంశాలపై నిపుణులు చర్చించారు.

అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు

ఆర్డీఓ దశరథ్ నాయక్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 26: పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులైన పేదలను గుర్తించి దసరాలోపు కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే శ్రీగణేశ్ తెలిపారు. గురువారం సికింద్రాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ దశరథ్ నాయక్‌ను ఎమ్మెల్యే కలిశారు. పెండింగ్‌లో ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మడ్‌పోర్టు, మారేడ్‌పల్లి, సిల్వర్ కాంపౌండ్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలని ఇప్పటికే సీఎం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారని పేర్కొన్నారు. పైరవీలు చేసే వారికి ఇవ్వొద్దని ఇప్పటికే ఆర్డీఓకు ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరుతో పేదలు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. మధ్యవర్తులను ఎవరూ ఆశ్రయించవద్దని, ఏమైనా సందేహాలు ఉంటే స్థానిక ఎమ్మార్వో, ఆర్డీఓను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. డబుల్ బెల్‌రూం ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, ఇందులో ఎలాంటి అనుమానలు, అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.

ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు ప్రారంభం

ముషీరాబాద్, సెప్టెంబర్ 26: ముషీరాబాద్ మండలం పరిధిలో వివిధ పాఠశాల విద్యార్థులకు ముషీరాబాద్ జోన్ ఇంటర్ స్కూల్ ఖోఖో, కబడ్డీ టోర్నమెంట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉస్మానియా యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యూకేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్ ప్రారంభించారు. ముషీరాబాద్ విద్యామండలి కార్యదర్శి శ్రీలత, ముషీరాబాద్ డిప్యూటీ డీఈఓ చిరంజీవి, జయలక్ష్మి, భారతి, బాలరాజు, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీదేవి, జ్యోతిశ్రీ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ఖైరతాబాద్: విద్యార్థి దశ నుంచే పిల్లలు క్రమ శిక్షణ అలవర్చుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బంజా రాహిల్స్‌లోని ముఖ